# కరెంట్ అఫైర్స్

**1.** 2018, జులై 21న కేంద్ర ఆర్థికశాఖ మంత్రి పీయూష్ గోయల్ అధ్యక్షతన దిల్లీలో జరిగిన జీఎస్టీ మండలి 28వ సమావేశంలో ఎన్ని వస్తువులపై పన్ను తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు?

1) 58 2) 68 3) 78 4) 88

**2.** 2018, జులై 20న పాకిస్థాన్ జట్టు ఓపెనర్ ఫకర్ జమాన్ ఏ జట్టుతో జరిగిన వన్డేలో డబుల్ సెంచరీ చేసి ఈ ఘనత సాధించిన తొలి పాకిస్థానీ క్రికెటర్‌గా రికార్డు సృష్టించాడు? (ఫకర్ జమాన్ తన 17వ వన్డేలోనే ఈ ఘనత సాధించాడు. 156 బంతుల్లో 24 ఫోర్లు, 5 సిక్సర్లతో 210 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. వన్డేల్లో డబుల్ సెంచరీ చేసిన ఆరో ఆటగాడు ఫకర్ జమాన్. ఓవరాల్‌గా ఇది ఎనిమిదో డబుల్ సెంచరీ. రోహిత్ శర్మ ఒక్కడే మూడు డబుల్ సెంచరీలు సాధించాడు).

1) జింబాబ్వే 2) బంగ్లాదేశ్ 3) వెస్టిండీస్ 4) శ్రీలంక

**3.** భారత్ 2018 – 19, 2019 – 20లలో వరుసగా ఎంత శాతం చొప్పున వృద్ధిరేటును నమోదు చేసే అవకాశం ఉందని ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడీబీ) అంచనా వేసింది? (గత ఆర్థిక సంవత్సరం 2017 – 18 చివరి త్రైమాసికంలో 7.7 శాతం వృద్ధి నమోదు ద్వారా దక్షిణాసియా ప్రాంతంలో వృద్ధిపరంగా భారత్ అగ్రగామిగా నిలిచిందని ఏడీబీ పేర్కొంది. 2018లో చైనా వృద్ధి రేటు 6.6 శాతానికి, 2019లో 6.4 శాతానికి తగ్గుతుందని ఏడీబీ అంచనా వేసింది. 2017లో చైనా వృద్ధిరేటు, 6.9 శాతంగా నమోదు కావడం గమనార్హం)

1) 7.2%, 7.5% 2) 7.3%, 7.6% 3) 7.4%, 7.7% 4) 7.5%, 7.8%

**4.** 2018 – 19 సంవత్సరానికి ది ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎఫ్ ట్యాప్సీ) నూతన అధ్యక్షుడిగా ఎవరు ఎన్నికయ్యారు? (సీనియర్ ఉపాధ్యక్షుడిగా కరుణేంద్ర ఎస్.జాస్తి ఎన్నికయ్యారు. ఎఫ్ ట్యాప్సీ సెక్రటరీ జనరల్ సంజయ్ కపూర్)

1) జీఎం సురానా 2) ధర్జీభాయ్ సావ్లా 3) ఎం.ఎల్.అగర్వాల్ 4) అరుణ్ లుహారుకా

**5.** సంస్థలు, వ్యక్తుల వద్ద ఎంతకు మించి నగదు ఉండకూడదంటూ పరిమితులు విధించాలని నల్లధనంపై ఏర్పాటైన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధిపతి విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎం.బి.షా ఇటీవల కేంద్ర ప్రభుత్వానికి సూచించారు? (ఇంత మొత్తానికి మించి నగదు ఉంటే దాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కూడా సిఫారసు చేశారు. ఈ పరిమితి రూ.15 లక్షలు – రూ.20 లక్షలుగా ఉంటే సరిపోతుందని గతంలో చెప్పగా, ఆ మొత్తం చాలా తక్కువ కావడంతో నగదు పరిమితిని పెంచాలని తాజాగా అభిప్రాయపడ్డారు.)

1) రూ.50 లక్షలు 2) రూ.కోటి 3) రూ.1.5 కోట్లు 4) రూ.2 కోట్లు

**6.** జాతీయ విపత్తుల జాబితా, నిబంధనల పరిధిలో ఉన్న పిడుగుపాటును తెలంగాణ ప్రభుత్వం స్థానిక విపత్తుల జాబితాలో చేర్చడంతో పాటు ప్రత్యేక విపత్తుగా గుర్తిస్తూ పిడుగుపాటు మృతులకు ఎంత మొత్తాన్ని పరిహారంగా ఇవ్వాలని నిర్ణయించింది? (పిడుగుపాటు మృతులకు ఆపద్బంధు పథకం కింద గతంలో రూ. 50 వేలు ఇచ్చేవారు)

1) రూ.4 లక్షలు 2) రూ.5 లక్షలు 3) రూ.6 లక్షలు 4) రూ.7 లక్షలు

**7.** వివాదాస్పద 'యూదుల (జ్యూయిష్) బిల్లు'కు ఇజ్రాయెల్ పార్లమెంట్ 'నెస్సెట్' ఏ రోజున ఆమోదం తెలిపింది? (ఈ బిల్లు ప్రకారం ఇజ్రాయెల్‌ను ఇకపై 'జాతీయ యూదు ప్రజల రాజ్యం'గా వ్యవహరిస్తారు. హిబ్రూ ఇక దేశ అధికార భాషగా మారుతుంది. గతంలో అధికార భాషల్లో ఒకటిగా ఉన్న అరబిక్‌కు ఆ హోదాను రద్దు చేసి కేవలం ప్రత్యేక భాష హోదా కల్పించారు. ఈ బిల్లు జాత్యహంకారంతో, వర్ణవివక్షతో కూడిందని మైనార్టీలైన అరబ్ చట్టసభ సభ్యులు, ప్రతిపక్షాల నేతలు, పాలస్తీనీయన్లు తీవ్రంగా నిరసించారు)

1) 2018, జులై 19 2) 2018, జులై 20 3) 2018, జులై 21 4) 2018, జులై 22

**8.** ఐరోపా సమాఖ్య (ఈయూ)కు చెందిన కాంపిటీషన్ కమిషన్ ఇటీవల గూగుల్‌కు ఎంత మొత్తం జరిమానా విధించింది? (తన ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్- ఓఎస్‌కున్న మార్కెట్ వాటాను ఉపయోగించుకుని పోటీ చట్టాలకు వ్యతిరేకంగా గూగుల్ లబ్ధి పొందిందన్నది ప్రధాన ఆరోపణ)

1) రూ.25,000 కోట్లు 2) రూ.30,000 కోట్లు 3) రూ.35,000 కోట్లు 4) రూ.40,000 కోట్లు

**9.** దాశరథి కృష్ణమాచార్య అవార్డును 2018 సంవత్సరానికి తెలంగాణ ప్రభుత్వం ఎవరికి ప్రదానం చేసింది? (ఈయన రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడకు చెందినవారు. ఈయన సంపుటి 'పాలకంకుల కల'కు సినారె పురస్కారం, మల్లావఝుల సదాశివుడి స్మారక పురస్కారం లభించాయి. దాశరథి కృష్ణమాచార్య జయంతి సందర్భంగా జులై 22న ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. అవార్డు విలువ రూ. 1,01,116)

1) నందిని సిధారెడ్డి　　2) వఝుల శివకుమార్
3) దేశపతి శ్రీనివాస్　　4) సుద్దాల అశోక్ తేజ

**10.** 2018, జులై 18న యూరోపియన్ యూనియన్ (ఈయూ) ఏ ఆసియా దేశంతో చారిత్రక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకుంది? (దీని ప్రకారం ఈయూ నుంచి దిగుమతి చేసుకునే పలు ఉత్పత్తులపై ఈ దేశం చాలావరకు టారిఫ్‌లు ఎత్తివేయనుంది.)

1) చైనా　　2) భారత్　　3) జపాన్　　4) సింగపూర్

**11.** యూఎస్ ఓపెన్ టెన్నిస్ గ్రాండ్‌స్లామ్ సింగిల్స్ టైటిల్ విజేతలకు ఈ ఏడాది ఎంత మొత్తం చొప్పున ప్రైజ్‌మనీ లభిస్తుంది? (యూఎస్ ఓపెన్ విజేతలకు ఈ ఏడాది ప్రైజ్ మనీని భారీగా పెంచారు. గ్రాండ్‌స్లామ్ టోర్నీల చరిత్రలో ఇదే అత్యధిక ప్రైజ్‌మనీ కావడం విశేషం. పురుషులు, మహిళల సింగిల్స్ విజేతలకు సమాన ప్రైజ్ మనీ ఇచ్చిన తొలి గ్రాండ్ స్లామ్ టోర్నీ యూఎస్ ఓపెనే. 1973 నుంచే సింగిల్స్ విజేతలకు ప్రైజ్‌మనీ 'సరిసమానం' చేసిన చరిత్ర ఈ టోర్నీదే. ఆగస్టు 27న ప్రారంభమయ్యే ఈ గ్రాండ్‌స్లామ్ టోర్నీకి ఈ ఏడాది స్వర్ణోత్సవ వేడుక కానుంది).

1) రూ. 16 కోట్లు　　2) రూ. 20 కోట్లు　　3) రూ. 26 కోట్లు　　4) రూ. 30 కోట్లు

**12.** సౌర వ్యవస్థలోనే అతిపెద్దదైన గురుగ్రహం చుట్టూ తిరుగుతున్న ఎన్ని ఉపగ్రహాలను ఇటీవల అమెరికా శాస్త్రవేత్తలు గుర్తించారు? (దీంతో గురుగ్రహం చుట్టూ తిరుగుతున్న చంద్రుళ్ల సంఖ్య 79కి చేరింది. కొత్తగా గుర్తించిన వాటిలో ఒకటి మాత్రం ధ్వంసమైనట్టు, మిగిలినవి గోళాకారంలోనే ఉన్నాయని శాస్త్రవేత్తలు వెల్లడించారు. ధ్వంసమైన ఉపగ్రహానికి వాలెటుడో అనే పేరును ప్రతిపాదించారు.)

1) 10　　2) 12　　3) 14　　4) 16

**13.** బీసీసీఐ ఇటీవల ప్రకటించిన 2018 – 19 దేశవాళీ క్రికెట్ సీజన్ షెడ్యూల్ ప్రకారం 2018 – 19లో మొత్తం ఎన్ని మ్యాచ్‌లు జరగనున్నాయి? (సీనియర్ పురుషులు, మహిళలు, అండర్ – 16 బాలబాలికల వయోపరిమితిలో ఈ మొత్తం మ్యాచ్‌లు జరగనున్నాయి)

1) 1017　　2) 1507　　3) 2017　　4) 2507

**14.** అయిదు ప్రభుత్వ రంగ బ్యాంకులకు ఎంత మొత్తం మూలధన సాయాన్ని అందించాలని ఇటీవల ప్రభుత్వం నిర్ణయించింది? (పంజాబ్ నేషనల్ బ్యాంక్‌కు అత్యధికంగా రూ. 2816 కోట్ల మూలధన సాయాన్ని ప్రభుత్వం అందించనుంది. మిగిలిన వాటిలో కార్పొరేషన్, ఆంధ్రా, అలహాబాద్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్‌లు ఉన్నాయి)

1) రూ. 11,336 కోట్లు　　2) రూ. 12,336 కోట్లు
3) రూ. 13,336 కోట్లు　　4) రూ. 14,336 కోట్లు

**15.** దళిత పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే లక్ష్యంతో ఏర్పాటైన దళిత్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (డిక్కీ) జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎవరు నియమితులయ్యారు? (ఈయన హైదరాబాద్‌కు చెందినవారు. పుణే కేంద్రంగా పనిచేస్తోన్న డిక్కీలో 8500 మంది దళిత పారిశ్రామికవేత్తలు సభ్యులుగా ఉన్నారు)

1) రాజేష్ సరాయియా　　2) చంద్రభాన్ ప్రసాద్　　3) మిలింద్ కాంబ్లే　　4) నర్రా రవికుమార్

**16.** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ల మధ్య చరిత్రాత్మక శిఖరాగ్ర భేటీ 2018, జులై 16న ఏ నగరంలో చోటు చేసుకుంది? (రెండు దేశాల నడుమ సంబంధాల విషయంలో నవశకాన్ని ప్రారంభించాలని ఇద్దరు నేతలు నిర్ణయించారు. సిరియా, ఉక్రెయిన్, చైనాల గురించే కాకుండా వాణిజ్య ధరలు మొదలైన అంశాలు వారి మధ్య చర్చకు వచ్చాయి).

1) పారిస్　　2) రోమ్　　3) జెనీవా　　4) హెల్సింకీ

**17.** ప్రపంచంలో తొలిసారి రిమోట్ కంట్రోల్ ద్వారా పనిచేసే మైక్రోస్కోప్‌ను ఇటీవల ఏ సంస్థ అందుబాటులోకి తెచ్చింది? (ఈ సంస్థ నేతృత్వంలో దేశంలోని ఎనిమిది ప్రముఖ సంస్థలు కలిసి రూ.40 కోట్లతో ఈ పరికరాన్ని రూపొందించాయి. లోకల్ ఎలక్ట్రోడ్ ఆటం ప్రోబ్ – లీప్‌గా ఈ మైక్రోస్కోప్‌ను వ్యవహరిస్తున్నారు)

1) ఎయిమ్స్, దిల్లీ 2) ఐఐఎస్సీ, బెంగళూరు

3) ఐఐటీ మద్రాస్ 4) ఎన్ఐఎన్, హైదరాబాద్

**18.** 69వ వనమహోత్సవంలో భాగంగా 2018, జులై 14న ఏ విద్యాలయంలో "వనం-మనం" కార్యక్రమాన్ని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారు? (రాష్ట్రంలో ఈ ఏడాది 25 కోట్ల మొక్కలు నాటడం లక్ష్యమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు)

1) ఐఐఎం, విశాఖపట్నం 2) ట్రిపుల్ ఐటీ, నూజివీడు

3) ఐఐటీ, తిరుపతి 4) ఎన్ఐటీ, తాడేపల్లిగూడెం

**19.** ఎన్‌సీఈఆర్‌టీ జాతీయ సాధన సర్వే – 2018లో తొలి నాలుగు స్థానాల్లో నిలిచిన రాష్ట్రాల సరైన వరుస క్రమాన్ని గుర్తించండి. (పదో తరగతి చదివే విద్యార్థుల ప్రతిభను ఆయా సబ్జెక్టుల్లో పరీక్షించి భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలను గుర్తించేందుకు ఎన్‌సీఈఆర్‌టీ ఈ ఏడాది ఫిబ్రవరి 5న దేశవ్యాప్తంగా సర్వే నిర్వహించింది. దేశంలోని 610 జిల్లాల్లో 44,514 పాఠశాలల్లో 15.44 లక్షల పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు అయిదు సబ్జెక్టుల్లో పరీక్ష నిర్వహించారు. ఈ ఫలితాలు తాజాగా వెల్లడయ్యాయి)

1) ఆంధ్రప్రదేశ్, దిల్లీ, కర్ణాటక, గోవా 2) కర్ణాటక, గోవా, ఆంధ్రప్రదేశ్, దిల్లీ

3) గోవా, దిల్లీ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక 4) దిల్లీ, ఆంధ్రప్రదేశ్, గోవా, కర్ణాటక

**20.** 2018, జులై 20న రాజ్యసభ కార్యకలాపాలకు తొలిసారిగా అధ్యక్షత వహించి వార్తల్లో నిలిచిన మహిళా ఎంపీ కహకశన్ పర్వీన్ ఏ పార్టీకి చెందిన వారు? (రాజ్యసభ ఛైర్మన్ ఎం.వెంకయ్యానాయుడు గత మార్చిలో వైస్‌ఛైర్మన్ల ప్యానల్‌లో ఆమెకు స్థానం కల్పించారు)

1) జేడీయూ 2) భాజపా 3) ఎస్పీ 4) ఆర్జేడీ

**సమాధానాలు**

1-4; 2-1; 3-2; 4-4; 5-2; 6-3; 7-1; 8-3; 9-2; 10-3; 11-3; 12-2; 13-3; 14-1; 15-4; 16-4; 17-3; 18-2; 19-4; 20-1.

**మోదీ సర్కారుపై వీగిన అవిశ్వాసం**

- నరేంద్ర మోదీ సర్కారుపై 2018, జులై 20న విపక్షాలు లోక్‌సభలో ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. తెదేపా సభ్యుడు గల్లా జయదేవ్ ప్రసంగంతో మొదలైన చర్చను అదే పార్టీ సభ్యుడు కేశినేని నాని ముగించారు. 12 గంటల్లో మొత్తం 33 మంది ప్రసంగించారు.
- మొత్తం 451 మంది ఎంపీలు అవిశ్వాస తీర్మానంపై జరిగిన ఓటింగ్‌లో పాల్గొన్నారు. తీర్మానానికి 325 మంది వ్యతిరేకంగా, 126 మంది అనుకూలంగా ఓటేశారు. ఓటింగ్ జరిగినప్పుడు శివసేన, బీజేడీ, తెరాస సభ్యులు సభలో లేరు.
- ఇప్పటిదాకా పార్లమెంటులో వివిధ ప్రభుత్వాలపై 26 అవిశ్వాస తీర్మానాలు నమోదయ్యాయి. తాజాగా జరిగింది 27వ అవిశ్వాస తీర్మానం.
- ఇందిరాగాంధీ ప్రభుత్వం 15సార్లు అవిశ్వాస పరీక్షను ఎదుర్కొంది. దేశ చరిత్రలో అన్ని సార్లు అవిశ్వాసాన్ని ఎదుర్కొన్న నేత మరొకరు లేరు. ఆమె తర్వాత లాల్‌బహదూర్ శాస్త్రి, పీవీ నరసింహారావు ప్రభుత్వాలు మూడుసార్లు, మొరార్జీదేశాయ్, వాజ్‌పేయీ ప్రభుత్వాలు 2 సార్లు చొప్పున, జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వం ఒకసారి అవిశ్వాస పరీక్షను ఎదుర్కొన్నాయి.
- బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం అవిశ్వాస పరీక్షను ఎదుర్కోవడం ఇది మూడోసారి. గతంలో వాజ్‌పేయీ ప్రధానిగా ఉన్నప్పుడు 1999లో ఒకసారి, 2003లో మరోసారి అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కొంది. 1999లో ఒక్క ఓటు తేడాతో ప్రభుత్వం కూలిపోయింది. 2003లో అవిశ్వాస తీర్మానం వీగిపోయింది.

- సోషలిస్టు నేత ఆచార్య కృపలానీ దేశంలోనే తొలిసారి అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. చైనా చేతిలో ఘోర పరాజయం అనంతరం నెహ్రూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా 1963 ఆగస్టులో లోక్‌సభలో ఆయన ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది.
- అవిశ్వాస తీర్మానం గురించి భారత రాజ్యాంగంలో ఎక్కడా ప్రస్తావించలేదు. లోక్‌సభ రూల్ బుక్ 198వ నిబంధన ప్రకారం సభలో అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టవచ్చు. ఇందుకు కనీసం 50 మంది ఎంపీల మద్దతు అవసరం.

**ఫోర్బ్స్ జాబితాలో బాలీవుడ్ నటులు**

- ప్రపంచంలో అత్యధికంగా ఆర్జిస్తున్న టాప్ – 100 సెలబ్రిటీల జాబితాలో భారత్ నుంచి ఇద్దరికి చోటు దక్కింది. దీనిని ఫోర్బ్స్ పత్రిక రూపొందించింది. బాలీవుడ్ నటులు అక్షయ్‌కుమార్ (రూ. 276 కోట్లు, 76వ స్థానం), సల్మాన్‌ఖాన్ (రూ. 257 కోట్లు, 82వ స్థానం)లు ఈ జాబితాలో చోటు పొందారు. అమెరికాకు చెందిన బాక్సర్ ఫ్లాయిడ్ మే వెదర్ రూ. 1951 కోట్ల ఆదాయంతో జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు. 2017, జూన్ 1 నుంచి 2018, మే 31 మధ్యకాలంలో ప్రముఖుల సంపాదన ఆధారంగా ఈ జాబితాను రూపొందించారు.

**రచయిత: సీహెచ్. కృష్ణ ప్రసాద్**

www.eenadupratibha.net
www.eenadupratibha.net